# మేడే జెండాను ఎగురవేసిన చిన్నం పెంచలయ్య



తిరుపతి, మే 01 (వుదయం ప్రతినిధి). 140 వ మేడే సందర్భంగా తిరుపతి రూరల్ మండలం ఓటేరు గ్రామంలో ఉన్న గంగిరెడ్డుల కాలనీ లో మేడే జెండాను ఎగురవేసి ఎర్రజెండా గొప్ప తనాన్ని వివరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కార్యక్రమం లో నగర కార్యవర్గ సభ్యులు ఓటేరు శాఖ కార్యదర్శి కె పద్మనాభ రెడ్డి, జె నాగరాజు విజయ, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

- పి వి పురం ఎస్టీ కాలనీ జోలికొస్తే చూస్తూ ఊరుకోం
- సిపిఐ హెచ్చరిక.



తిరుపతి, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి). తిరుపతి రూరల్ రామచంద్రపురం మండలం, పివిపురం ఎస్టీలు దళిత హక్కుల పోరాట సమితి, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాధ్ మాట్లాడుతూ పి.వి పురంలో 60 కుటుంబాల ఎస్టీలు సుమారు 50 ఏళ్లుగా నివాసం ఉన్నారని, ప్రస్తుతం కొందరు అగ్రవర్ణలకు చెందినవారు, గంగిరెడ్డి పల్లి బాబు రెడ్డి ఈ స్థలం మాకు చెందుతుందనీ, ఇల్లు ఖాళీ చేయాలని, వాటర్ ట్యాంకును కూడా పడదోసేస్తాం అని జెసిబి లతో ఎస్టీ కాలనీకి అనుకుని చదును చేయడం స్థానిక గిరిజనులను భయాందోళనకు గురి చేస్తున్నదనీ తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి ఎస్టీలను ఆదుకోవాలని వారికి భద్రత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ సంఘాల తిరుపతి జిల్లా కార్యదర్శి వై. నందయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డా. ఆర్ బలరాం మాట్లాడుతూ పివిపురం ఎస్టిల పట్ల దురుసుగా ప్రవర్తించి వారి స్థలాలను ఆక్రమించే అగ్రవర్ణాలపై కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. పీవీ ఎస్టీలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని గిరిజనులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆర్డిఓ పరిపాలన అధికారి పి.ఝాన్సీ లక్ష్మి గారికి టీవీ పురం ఎస్టిల సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జింక నాగరాజు, జనసేన నాయకులు శ్రీకాంత్, ఉష, రాజేష్, కే రవి, కిరణ్, గంగా చెంచయ్య పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధుడి చేత సానబట్ట బడిన రేపటి పౌరులు

## యలమంచి



కంకిపాడు మే 1 వుదయం ప్రతినిధి :- ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చిన్న వయస్సులోనే పార్టీ ప్రక్షాళనను భుజాన వేసుకొని కీలక బాధ్యతలను చేపట్టడం క్షేత్రస్థాయిలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన నిమిత్తం యువగళం పాదయాత్ర నిర్వహణ... ఈ నేపధ్యంలో కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ బాధ్యతలను ఎంచుకొని రేపటి పౌరులను మెరికల్లా తీర్చిదిద్దే యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. విద్యాశాఖ ప్రక్షాళనకు ఎన్నో విప్లవాత్మకమైన చర్యలు చేపట్టారు. వివిధ రకాల యాప్‌లు, భోధనేతర బాధ్యతల నుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించి,

వారి సమయాన్ని విద్యా భోదనకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా, కేవలం రెండేళ్ళ వ్యవధిలోనే తాజా పదవ తరగతి ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే అత్యద్భుతమైన రీతిలో మొత్తం మీద 85.25 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా, ప్రభుత్వ బడుల్లో చదివిన నలుగురు చిన్నారులు 596/600 మార్కులు, మరో తొమ్మిది మంది చిన్నారులు 595/600 మార్కులు సాధించడంతో అందరి నుండి ప్రశంశలు అందుకుంటున్నారు....యువ నాయకులు నారా లోకేష్ అని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. నేడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాజాగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర విద్యాశాఖ తరహాలోనే తెలుగుదేశం పార్టీ కూడా నూతన ఉత్తేజాన్ని నింపుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవితను, అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్ళడం ఖాయమని ప్రస్తుతించారు.

# కృషి ,పట్టుదల విజయానికి పట్టుకొమ్మలు. ఎంఈఓ బాలసుబ్రమణ్యం



యర్రావారిపాలెం, మే 01 (వుదయం ప్రతినిది) పదవ తరగతి ఫలితాలలో తిరుపతి జిల్లా లో టాప్ 10లో 6 వ స్థానంలో నిలిచిన విద్యార్థిని. మండలంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నెరబైలు తన్నేరు మాధురి (590) మార్కుల ఉత్తీర్ణత సాధించినందుకు హృదయపూర్వక అభినందన తెలిపిన మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రమణ్యం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అద్భుత విజయానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని తల్లిదండ్రులకు నా ప్రత్యేక అభినందనలు మరియు ధన్యవాదాలు.విద్యా నామ నరస్య రూపమధికం ప్రచ్ఛన్నగుప్తం ధనంవిద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః ।విద్యా బంధుజనో విదేశగమనే విద్యా పరం దైవతంవిద్యా రాజసు పూజ్యతే న తు ధనం విద్యావిహీనః పశు. మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో ఇలాంటి ఉత్తీర్ణత లు మరెన్నో విజయాలుసాధించాలని కోరుతున్నాను.

# నెల్లూరులో టీడీపీ మహానాడు సన్నాహాలు



నెల్లూరు, మే 01, వుదయం ప్రతినిధి:ఈనెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు-ార్యక్రమానికి ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా కోవూరు, నెల్లూరు రూరల్ ప్రాంతాల్లో మహానాడు నిర్వహణకు అనువైన స్థలాలను టీడీపీ ముఖ్య నేతలు శుక్రవారం పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కూడా పాల్గొని, పార్టీ నాయకులతో కలిసి స్థలాలపై సమగ్రంగా పరిశీలన చేపట్టారు. మహానాడు నిర్వహణకు అవసరమైన విస్తీర్ణం, భారీగా వచ్చే ప్రజలకు రాకపోకల సౌకర్యం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎటువంటి అవాంతరాలు లేకుండా కార్యక్రమం విజయవంతం కావాలంటే ముందస్తు ప్రణాళికలు కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, మహానాడు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తలకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహానాడు నిర్వహణకు సంబంధించిన తుది స్థలం మరియు ఏర్పాట్లు త్వరలో ఖరారు కానున్నాయి.

# ఆదురుపల్లిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.



ఆత్మకూరు రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి) మే 1వ తేదీ చేజర్ల మండలం ఆదురుపల్లిలో పెంచలకోన బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక టిడిపి నాయకులు పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ మెంబర్ చీర్ల వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదానంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పెంచలకోనకు బ్రహ్మోత్సవాల నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు రుచికరమైన భోజనాన్ని అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. భక్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చీర్ల శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ మండల నాయకుడు పటాన్ శాన్వాస్ గల్లా పుల్లయ్య, చవళం జనార్ధన్, తదితర టీడీపీ నాయకులు టిడిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

- ఎమ్మెల్యే నివాసంలో అభినందనలు
- కావలి టౌన్ ఫస్ట్‌గా శరణ్య



కావలి, మే 01, వుదయం ప్రతినిధి:
టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్‌కు చెందిన బట్టే శరణ్య 600లో 597 మార్కులు సాధించి కావలి టౌన్ ఫస్ట్‌గా నిలిచింది. అలాగే సి.హెచ్. వివేక్ 594 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు. శుక్రవారం శ్రీ చైతన్య యాజమాన్యం, విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. మంచి ఫలితాలు సాధించినందుకు ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. తమ గ్రామానికి, పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.
విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా అభినందిస్తూ, పిల్లల విద్యలో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అమర్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వి.ఆర్.పురంలో ఘనంగా మేడే వేడుకలు:

- అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే
- మండలవ్యాప్తంగా రెపరెపలాడిన ఎర్రజెండాలు.
- శ్రమజీవుల ఎట్టి చాకిరి హక్కుల పోరాటమే మేడే ప్రధాన లక్ష్యం.
- శ్రామికులు 8 గంటల పని నిమిత్తం, పోరాడిన రోజు మేడే
- 1890 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించారు. ఇది శ్రామిక ఐక్యవేదిక.



వి.ఆర్.పురం, మే 1 ఎపి వుదయం న్యూస్.
పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలంలో శ్రామికులు కార్మికులు రోజైన మేడే ను పాలు చోట్ల ఘనంగా జరిగించారు.
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా వి.ఆర్.పురం మండలంలో కార్మిక లోకం ఒక్కటైంది. మండలంలోని వాడవాడలా కార్మిక పక్షపాత ఎర్రజెండాలు రెపరెపలాడాయి.ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో కార్మిక సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మండలంలోని రేఖపల్లి, జంక్షన్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు జెండా ఆవిష్కరించారు. సున్నవారిగూడెం, రామవరం, జీడిగుప్ప, శ్రీరామ గిరి, చొక్కానపల్లి, ములకనపల్లి కుందులూరు, అడివి వెంకన్నగూడెం, వీర పాపన్న కుంట, తదితర గ్రామాల్లో సిపిఎం సీనియర్ నాయకులు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, సిఐటియు యుటిఎఫ్ నాయకులు తమ కార్యాలయాలు గ్రామాల్లో ఎర్రజెండాలను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యతను, హక్కుల సాధన కోసం ఎందరో త్యాగధనులు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరింత ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, కార్మిక చట్టాలను రక్షించుకోవడం ప్రతి కార్మికుడి బాధ్యతని వారు స్పష్టం చేశారు. సిపిఎం జిల్లా నాయకులు సోయం చినబాబు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నదని లేబర్ కోడ్స్ ఎత్తేస్తుందని ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చిందని నిత్యవసర వస్తువులు పేదవాడికి అందనంత దూరంలో ఉన్నాయని సామాన్యులు బతికే పరిస్థితి లేదని కావున కార్మికులు కర్షకులుపోరాటాలకి సిద్ధం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి ఎంపీపీ కారం లక్ష్మి ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ సిపిఎం, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, మండల నాయకులు పోడియం. శ్రీరామ్మూర్తి, సత్తిబాబు, పండ వెంకటేశ్వర్లు, చీరపు తాతబాబు, పులి బుజ్జి, కమ్మ చిచ్చు సత్యనారాయణ, గుండుపూడి లక్ష్మణరావు, కొండారెడ్డి, ఖాదర్, సిపిఎం సీనియర్ నాయకులు పంకు. శ్రీరామ్మూర్తి సోడి మల్లయ్య, హాజరత్ పులి ధర్మరాజు ఆత్మకూర్ కాంతారావు కుకునూరు నాగరాజు జల్లి సత్యనారాయణ, గొంది ధారయ, వేటగాని సూరి, సిఐటియు, మండల కన్వీనర్ గొర్రె రాజు యుటిఎఫ్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని నినాదాలు చేశారు. మండలవ్యాప్తంగా మేడే వేడుకలు ప్రశాంతంగా, స్ఫూర్తిదాయకంగా సాగాయి.

# కావలిలో సత్తా చాటిన వి.ఏ.ఎస్ పాఠశాల విద్యార్థులు





కావలి, మే 01, వుదయం ప్రతినిధి:కావలి పట్టణం గాయత్రీ నగర్ లో ఉన్న వి.ఏ.ఎస్ హై స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పదవ తరగతిలో సత్తా చాటారని కరస్పాండెంట్ బి కొండప నాయుడు పేర్కొన్నారు. 38 మంది హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల టాపర్ గా 593 మార్కులతో సిహెచ్ అమృత కైవసం చేసుకుందన్నారు. 590 మార్కులతో ప్రణీత్ కుమార్, అమన్ ఆసిక్ అనే విద్యార్థులు ఇరువురు సాధించారని, 500కు పైగా మార్కులను 31 మంది విద్యార్థులు సాధించి సత్తా చాటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. గీతాంజలి పాఠశాల విద్యార్థులు: కావలి బర్మా వీధిలో ఉన్న గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ ఎం ఉమామహేశ్వరి, ప్రధానోపాధ్యాయులు పి మహేష్ కుమార్ పేర్కొన్నారు. 590 మార్కులతో కే మహాలక్ష్మి పాఠశాల టాపర్ గా నిలిచారని తెలిపారు. గతం కంటే ఈ సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

# కూటమి పాలనలో అర్హుల గడప వద్దకే సంక్షేమం

**ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ మే 1 వుదయం ప్రతినిధి:- సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 4వ డివిజన్, ఎన్ఎసి కళ్యాణ మండపం వెనుక ఉన్న ప్రకాష్ నగర్ ప్రాంతంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ లబ్ధిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడపదాకా చేరుతున్నాయని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత మరియు నమ్మకం కలుగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా పేదలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి పింఛన్లు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తుందని అని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఇంటికి సహాయం చేరేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు. కేవలం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కోసం ఈ నెలలో ఎన్టీఆర్ రూ. 2,720.67 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రూ.63,158 కోట్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో పేదలకు అందించామని తెలిపారు. ఒకటవ తారీకు సెలవు రోజు అయితే ముందురోజే పింఛన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు ఉన్నారు..

# కార్మిక సంక్షేమానికి కట్టుబడిన పార్టీ టీడీపీ

గద్దె క్రాంతి కుమార్

విజయవాడ మే 1 వుదయం ప్రతినిధి:- కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తారని వారి కష్టంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ భావిస్తుందని అందుకనే తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కార్మికుల పక్షాన నిలబడే పార్టీగా గుర్తింపు తెచ్చుకుందని ప్రతి కార్మికుడికి గౌరవం, భద్రత కల్పించడం కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుందని అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు.

శుక్రవారం ఉదయం కార్మిక దినోత్సవ పురస్కరించుకొని 7వ డివిజన్ పరిధిలోని లబ్బీపేట పివిపి మాల్ వద్ద జరిగిన మేడే దినోత్సవ వేడుకలలో టిడిపి నాయకులు గద్దె క్రాంతికుమార్ పాల్గొని టి.ఎన్.టి.యు.సి మరియు టిడిపి జెండాలను ఆవిష్కరించి కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు మజ్జిగ లస్సీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా సహాయం అందించిందన్నారు. రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రత్యేకంగా మహిళా కార్మికుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకుందన్నారు. అమరావతి నిర్మాణ పనుల వల్ల కార్మికుల జీవనోపాధి మెరుగు పడిందన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణాలను నిలిపివేయడం ద్వారా అనేక మంది కార్మికుల జీవనాన్ని దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "కార్మిక--కర్షక చెమట చుక్కల నుంచే తెలుగుదేశం పార్టీ పుట్టింది" అని ఎన్టీఆర్ గారు చెప్పిన మాటలు ఈ రోజు కూడా సత్యమేనని గుర్తు చేసేలా చంద్రబాబు పని చేటున్నారన్నారు. "కార్మికుడి చెమటకు తెలుగుదేశం ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని స్పష్టం చేశారు. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదని నమ్మే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎల్లప్పుడూ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సంక్షేమంపై ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కార్మికులు, కర్షకులు కలిసి నడిస్తేనే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని, అందుకే వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తూ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొకర ఆదిబాబు, నూతక్కి రాము, రాయవరపు అశోక్, షేక్ హుస్సేన్, పి.దుర్గారావు, దావూరి గాంధీ, పటమట సతీష్ చంద్ర, భాగం సాయి, రాంబాబు, పెద్దిరాజు నాగేశ్వరరావు, ఎం.కాశి, సిహెచ్.దుర్గారావు, కె.నాగరాజు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# మున్సిపల్ కార్మికులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంచిర్యాలరామకృష్ణాపూర్ మే 01 (వుదయం ప్రతినిధి)** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక తవకల్ పాఠశాలలో మేడే వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్మికులకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని కార్మికుల హక్కుల కోసం, ఐక్యత కోసం కార్మికులు పడే శ్రమను గుర్తించి, ప్రభుత్వాలు డిగినిటీ ఆఫ్ లేబర్ కింద గుర్తించాలనే ఉద్దేశంతో కార్మికులు మేడేను నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో, చికాగోలో 1886 దోపిడీదారులకు వ్యతిరేకంగా కార్మికుల సోదరులు ఐక్యంగా పోరాటం చేసి హక్కులను కాపాడుకోవడం జరిగిందని, మన భారతదేశంలో 1923 లో ట్రేడ్ యూనియన్ ప్రారంభించినప్పటి నుండి మేడే సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలు మేడే రోజున సెలవుదినంగా ప్రకటించినదన్నారు. ముఖ్యంగా 8 గంటల పని దినాలు, ఎనిమిది గంటలు కాలక్షేపం, 8 గంటలు వినోదాలకు కేటాయించాలని చట్టాలను రూపొందించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు ఉదయాన్నే వెళ్తే సాయంత్రం వరకు అక్కడే గడపడం జరుగుతుందని, తమ కుటుంబాలకు తెలియనంతగా శ్రమ పడుతూ కార్మిక వాడలను శుభ్రపరుస్తూ నిత్యం సేవలందిస్తున్నారని కొనియాడారు. వారి సేవలకు ఎంత చేసిన తక్కువైనా అని అన్నారు. వారిని సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్ట సుధాకర్, చంద్రగిరి ఎల్లయ్య.మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి)** కథలాపూర్ మండల దుంపేట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అనంతరం వారికి దుంపేట గ్రామ విడిసి సభ్యులు గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు శాలువా తో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలతో పాటుగా స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఇట్టి పూజా కార్యక్రమంలో దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్ మాజీ సర్పంచ్ జెల్ల వేణుగోపాల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ ఉపసర్పంచ్ యాటకర్ల నర్సయ్య మాజీ ఉప సర్పంచ్ జవాజీ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ దొప్పల జలంధర్ వార్డు సభ్యులు ఊడుగుల ఓంకార్ గ్రామ విడిసి సభ్యులు గుండెటి రవికుమార్ పాలెపు రాజేందర్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి బోడిగే అనిల్ గౌడ్ కోడిగంటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**నాగిరెడ్డిపేట్,వుదయం** మేడే సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా శివారులో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికులను బీజేపీ నాయకురాలు కొండా మీరాతాయి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మేడే ప్రత్యేకతను వివరించి, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఈ రోజు ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీలతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తీవ్ర ఎండల నేపథ్యంలో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత నీరు తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ పని చేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి, వేసవి వేడిని తట్టుకునేందుకు ఉపశమనం కలిగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా మే డే వేడుకలు

**జన్నారం,మే 1(వుదయం విలేఖరి)**



జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే డే' వేడుకలను హమాలీ సంఘం, సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీపీఎం పార్టీ,హమాలీలు వేరు వేరుగా కార్మిక సంఘ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికుల హక్కుల కోసం,ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో అమరవీరులు చేసిన త్యాగాలను నాయకులు స్మరించుకున్నారు.ప్రస్తుత ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, హమాలీలు,భవన నిర్మాణ కార్మికులు,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని నాయకులు విమర్శించారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు, సీపీఎం మండల కార్యదర్శి, పార్టీ శ్రేణులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడిచర్ల గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సంబరాలు



**మలహర్రావు, (వుదయం ప్రతినిధి)** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండి స్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కార్మికుల హక్కుల కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన తీసుకొచ్చిన పలు చట్టాలు, నిర్ణయాలు నేటికీ కార్మికులకు రక్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. కార్మికుల కష్టం వెలకట్టలేనిదని, వారి శ్రమ రుణం తీర్చుకోలేనిదని సర్పంచ్ పేర్కొన్నారు. బంగారం కన్నా కార్మికుల చెమట విలువైనదని, శ్రామిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు కుర్రి రాజయ్య, ఉపాధ్యక్షులు సాట్ల పెల్లి శీను, బోయ శ్రీనివాస్, ఇందారపు రాజయ్య, ఇందారపు శంకర్, ఇందారం సమ్మయ్య, ఇందారపు అడవిరాజు, ఇందారపు పైడిత రాజు, ఇందారపు చందర్ ,తోకల పోచయ్య ,తోకల సమ్మయ్య, జంజర్ల సారయ్య, తుంగపల్లి సుమన్, మిణుగుల నాగేష్, అక్కపాక సమ్మయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జగిత్యాల మే 01 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల పట్టణ 19వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నియోజకవర్గంలో 100కు పైగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కేంద్ర ప్రభుత్వం దొడ్డువడ్లకు మద్దతు ధర పెట్టినా ఎఫ్ సి ఐ ధాన్యం సేకరణ కొనుగోలులో మాత్రం జాప్యం చేస్తుందన్నారు రైతులు సైతం డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలన్నారు ముఖ్యమంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చొరవ తీసుకుంటున్నారన్నారు అధికారులు ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలించడంలో చొరవ తీసుకోవాలని ఏలాంటి సమస్య ఉన్న అధికారులు ప్రజా ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు దేశంలో రాష్ట్రంలో పెట్రోలు డీజిలు కొరత వల్ల లారీలలో ధాన్యం తరలించడంలో కూడా కొంత జాప్యం ఒక కారణం కూడా అని అన్నారు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు

రైతులు అకాల వర్షాలు ధాన్యం సేకరణ జాప్యం దృష్ట్యా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమైండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ లు ఏనుగుల లావణ్య రాజు కూతురు శేఖర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొలుగురి దామోదర్ రావు నక్కల రాధ రవీందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్ కుసరి అనిల్ జిల్లా యూత్ అధ్యక్షులు భీరం రాజేష్ సీనియర్ నాయకులు బాల ముకుందం రవీందర్ రావు రాజు సాగర్ గంగాధర్ మెప్మా ఏ ఓ శ్రీనివాస్ టిఎంసి రజిత లావణ్య రైతులు పాల్గొన్నారు

# మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన ఎండి షాకీర్

**కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి)**



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మెట్పల్లి పట్టణంలో పలు కార్మిక సంఘాలు మేడే వేడుకలను నిర్వహించగా ఎట్టి వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షాకీర్ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఇంత అభివృద్ధిలో దూసుకుపోతుంది అంటే కార్మికుల ఘనతేనని కార్మికులు లేకుంటే ఏదీ లేదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మికులకు సంషేయ ఆరోగ్య విద్య పెన్షన్ పథకాలు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆటో సంఘం సెక్రటరీ నవాబ్ షేక్ మొహమ్మద్ ముజాహిద్ జమాల్ వెల్లుల ఆటో యూనియన్ అధ్యక్షులు జాకీర్ సైఫ్ అలీ పోచయ్య సాదుల్లా మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు డిఎస్పీ గా పదోన్నతి




**జగిత్యాల మే 01 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీగా పదోన్నతి పొందారు ఈ సందర్భంగా ఆయన ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు పోలీస్ శాఖలో పని చేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు

# పంచాయతీ కార్యదర్శి బుర్రీ సంపత్‌కు ఆర్థిక సహాయం అందజేత



**మల్హర్ రావు , వుదయం ప్రతినిధి**

మహా ముత్తారం మండలం పోలారం గ్రామ పంచాయతీలో ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బుర్రీ సంపత్ ఇటీవల పక్షవాతం బారిన పడి హన్మకొండలోని రక్షిత్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మిత్రులు, సహచరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మిత్రులు మల్లికార్జున రెడ్డి, కరుణాకర్, వేణుగోపాల్, గౌసుద్దీన్, మొగిలి, వీరయ్య మాట్లాడుతూ బుర్రీ సంపత్ రెగ్యులర్ ఉద్యోగి కాకుండా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తుండటంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం చాలా క్లిష్టంగా మారిందని తెలిపారు. ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులకు, రూ.40,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు వెల్లడించారు. ఆర్థిక సాయాన్ని భూపాలపల్లి జిల్లాలో ఉన్న కార్యదర్శులు అందరూ సహాయం చేశారని తెలిపారు అయితే వైద్యులు సూచించిన ప్రకారం చికిత్స కోసం సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సహాయం చేయదలచిన వారు క్రింది ఫోన్‌పే నంబర్ ద్వారా ఆర్థిక సహాయం అందించవచ్చని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఫోన్‌పే నంబర్: 9492439336
పేరు: ఆకుల మమత

# 2070వ బుద్ధ జయంతి సందర్భంగా కరపత్రాలు విడుదల

**జన్నారం,మే 1(వుదయం విలేఖరి)**



2070వ బుద్ధ జయంతి సందర్భంగా శుక్రవారం జన్నారం మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు కరపత్రాలు విడుదల చేశారు.జీవక విపస్సన బుద్ధ విహార్ ఆధ్వర్యంలో "సంతోషమే నిజమైన సంపద" అనే శీర్షికతో రూపొందించిన కరపత్రాలను భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ఆర్ రమేష్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మునేసుల శైలెందర్, అంబేద్కర్ సంఘం నాయకులు పాట్ల నాగేష్ సంయుక్తంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బౌద్ధం కేవలం మతం కాదని, అది జీవన విధానమని తెలిపారు. విపస్సన ధ్యానం ద్వారానే మనిషి దుఃఖ విముక్తి పొంది నిజమైన సంతోషాన్ని, మానసిక ప్రశాంతతను పొందగలడని కరపత్రంలో పేర్కొన్నారు. క్రీ.పూ. 3000 సంవత్సరాల నుండి బౌద్ధం ప్రపంచ శాంతికి కృషి చేస్తోందని, నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలను నెలకొల్పి విజ్ఞానాన్ని ప్రసాదించిందని గుర్తు చేశారు. "సబ్బ పాపస్స అకరణం, కుశలస్స ఉపసంపద, సచిత్త పరియోదపనం" అనేదే బుద్ధుని శాసనమని, "అప్పదీపో భవ" అంటూ స్వయం ప్రకాశం కావాలని బౌద్ధం బోధించిందన్నారు. మానవ హక్కులు, మహిళా స్వేచ్ఛ, అందరికీ విద్యను మొదట ప్రసాదించింది బౌద్ధమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్లకుంట ప్రభుదాస్, జాడి గంగాధర్, దుర్గం వినోద్, కూకటికారి బుచ్చయ్య నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం



**కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి)** కార్మికుల దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్.లో కోరుట్ల మెట్‌పల్లి పట్టణాల్లోని వ్యాపార సముదాయాల్లో పని చేస్తున్న కార్మికులకు తన స్వంత నిధులతో లేబర్ అండ్ ఇన్స్యూరెన్స్ కార్డులను పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామ్ సంజయ్ మాట్లాడుతూ కార్మికులు సమాజానికి బలమైన వెన్నుముకలని వారి శ్రమతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు కార్మికులందరూ యూనియన్‌గా ఏర్పడి ఒకటిగా నిలబడితే తమ హక్కులను సులభంగా సాధించుకోవచ్చునని సూచించారు ఎలాంటి సమస్యలు వచ్చినా ఎలాంటి ప్రయత్నాలు చేసినా తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు అదేవిధంగా బ్యాంకు ఎల్ డి ఎం రామ్ కుమార్ తో కలిసి కార్మికులకు చిన్నపాటి వ్యాపారాలపై అవగాహన కల్పించారు స్వయం ఉపాధి అవకాశాలు బ్యాంకు రుణాలు ఎలా పొందాలి ప్రభుత్వ పథకాల ద్వారా ఎలా లబ్ధి పొందాలనే విషయాలపై అవగాహన కల్పించారు కార్మికులు ఆర్థికంగా ఎదగడానికి ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ స్థానిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మే డే సందర్భంగా పారిశుధ్య కార్మికురాలు సత్తెమ్మ కు సన్మానం



**కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి)** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు బాపురపు సత్తెమ్మ కు మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా విశిష్ట గౌరవం దక్కింది జగిత్యాల ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మేడే కార్యక్రమంలో ఆమెను ఉత్తమ పారిశుధ్య కార్మికురాలిగా ఎంపిక చేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ చేతుల మీదుగా సత్తెమ్మకు ప్రశంసా పత్రం శాలువాతో సన్మానించారు పైడిమడుగు గ్రామ పరిశుభ్రత కోసం అనేక సంవత్సరాలుగా అంకితభావంతో నిస్వార్థంగా సేవలందిస్తున్న సత్తెమ్మ కృషికి ఇది దక్కిన గుర్తింపుగా అధికారులు తెలిపారు ఎలాంటి వాతావరణ పరిస్థితులలోనైనా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఆమె చూపిన నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ ఉప సర్పంచ్ గాంధారి సుజాత పాలకవర్గ సభ్యులు సత్తెమ్మ ను అభినందించారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బి రాజా గౌడ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే




**కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి)**

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో మేడే వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమీపంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడ కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు సుతారి రాములు రాంబాబు మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ధాన్య సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి




**జగిత్యాల మే 01 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో శుక్రవారం నిర్వహించిన యాసంగి 202526 య సేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల క్లస్టర్ ఆఫీసర్స్ తో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు దిగుమతుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని అన్ లోడింగ్ వేగవంతం చేయాలని క్లస్టర్ ఆఫీసర్స్ ను ఆదేశించారు విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి సత్యప్రసాద్ హెచ్చరించారు జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత కోరుట్ల మెట్పల్లి డివిజినల్ అధికారులు జీవాకర్ రెడ్డి నరసింహారావు జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) నాయబ్ తహశీల్దారులు సివిల్ సప్లై సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సొంతింటి కల సాకారం



**జగిత్యాల మే 01 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల రూరల్ మండలం గొల్లపల్లే గ్రామ ఉపసర్పంచ్ ఏక్కల్ దేవి గంగరాజు తిరుపతి లు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టి శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి జాబితాపూర్ గ్రామానికి చెందిన లక్కం జల విజయ్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణం చేపట్టి శుక్రవారం గృహప్రవేశ వేడుకలు నిర్వహించగా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు హాజరైన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీర ను కానుకగా అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పేద మధ్యతరగతి ప్రామాణికం అన్నారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య సర్పంచ్ ప్రకాష్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లు కొలుగురి దామోదర్ రావు నక్కల రాధ రవీందర్ రెడ్డి మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు ఉప సర్పంచ్ మల్లేశం మాజీ సర్పంచ్ బాల ముకుందం మల్లారెడ్డి అంకం సతీష్ మాజీ ఎంపీటీసీ శంకర్ రవీందర్ రావు శాంతపు రావు విజయ్ కొమురయ్య ఎంపీఓ రవి బాబు.ఉప సర్పంచ్ సత్తిరెడ్డి సూర్య ప్రకాష్ మహేష్ రాజా గౌడ్ మహిపాల్ మహేష్ సంతోష్ రాజ్ కుమార్ అశోక్ తిరుపతి దనేశ్వర్ రావు వార్డ్ సభ్యులు రాజకుమార్ కందుల లాస్య శేఖర్ గౌడ్ పాల్గొన్నారు

